RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 256 పేజీలు - 08 శుక్రవారం 08 ఆగస్టు 2025

## నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టివేత

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్7: నగరంలో మరో మారు భారీగా గంజాయి పట్టుబడింది. ఇటీవల దాడులుచేయడంతో పాటు కూపీ లాగడంతో పాటు పలుచోట్ల నిఘా పెట్టారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. నగరంలోని చైతన్యపురిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి లభించడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. వాటిని విక్రయిస్తున్న వ్యక్తులు చిక్కారు. వారి నుంచి 11.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురిలో భూక్య శ్రీకాంత్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి 340 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అది ఎక్కడ నుంచి వచ్చిందని అతడిని ప్రశ్నించినప్పుడు అబ్బాస్ అనే వ్యక్తి వద్ద నుంచి తీసుకొచ్చానని నిందితుడు చెప్పాడు. అతడు ఇచ్చిన సమాచారంతో అతడి ఇంటికి వెళ్తే 850 గ్రాముల గంజాయి లభించింది. పోలీసులు అతడిని కూడా అరెస్టు చేసి విచారించారు. రెండో నిందితుడిని ఆరా తీయగా.. నడిమింటి మమత అనే మహిళ ఇంట్లో 10.693 కిలోల గంజాయి పట్టు-బడింది. వీటి విలువ రూ.6లక్షలు ఉంటు-ందని పోలీసులు తెలిపారు. ఈ రెండు కేసుల్లో నలుగురిపై కేసు నమోదు చేశామని, ముగ్గురిని అరెస్టు చేయగా.. ఒకరు పరారీలో ఉన్నారని చెప్పారు.

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్

### బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి

### రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం

### బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు


### మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్7: బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో మిగతా2లో...

# రాజీ పడే ప్రసక్తే లేదు..

## ట్రంప్‌కు ప్రధాని మోడీ కౌంటర్



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్7: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలపై ప్రధాని మోడీ స్పందించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని, భారత్ రాజీ పడే ప్రసక్తే లేదని మోడీ కౌంటర్ ఇచ్చారు. రష్యా ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై రెండుసార్లు అదనంగా 25 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే.

మిగతా2లో...

## నకిలీ జిఎస్టీ ఇన్వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

### - మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు




తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్7: రూ. 750 కోట్ల విలువైన 'నకిలీ' జిఎస్‌టి ఇన్వా యిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం మిగతా2లో...

# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

### జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు

### మరోమారు ఇసి తీరుపై రాహుల్ విమర్శలు



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్7: ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. మిగతా2లో...



# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

### భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం

### అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్7: హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, మిగతా2లో...

# ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

## - బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జనార్ హెచ్చరిక

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్7: టీజీఎస్ ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు-ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుందన్నారు. ఈ నియామక ప్రక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోందని పేర్కొన్నారు.





# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

### చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ

### పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్7: చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు మిగతా2లో...

## రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి

# బిఆర్ఎస్

### అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం

### కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు

### మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారు

### పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం

### తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్7: రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలి. మిగతా2లో...

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

- ఎన్‌డిఎ పక్షాల భేటీలో చర్చ
- నిర్ణయం మోడీ,నడ్డాలకు అప్పగింత



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్7: ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మిగతా2లో...

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

2లో

# రాజీ పడే ప్రసక్తే లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఈక్రమంలో గురువారం ఢిల్లీలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ.. "మాకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం. భారత్ ఎప్పుడూ రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడదు. సుంకాల పెంపుతో నష్టం జరుగుతుందని నాకు తెలుసు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను. దేశంలోని రైతులు, మత్స్యకారుల కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం" అని అన్నారు.

# నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి.

# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ-, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిట్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు- రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు- పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు- ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ-లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కునేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ-డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు- కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ- చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు- తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు-ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు- ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

# ఫామ్‌హౌజ్‌లో ఉండడమే ఓ జైలు

**● కెసిఆర్ అరెస్ట్‌పై రేవంత్ వ్యాఖ్య**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్7:** కేసీఆర్ అరెస్ట్ వార్తలపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే కేసీఆర్ అరెస్ట్ ఊహాగానాలకు తెరదించారు. కేసీఆర్ స్వీయ నియంత్రణలో బందీ అయ్యారని.. కొత్తగా ఆయన్ని జైల్లో పెట్టాల్సి అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. చర్లపల్లి జైలుకు ఫామ్‌హౌస్‌కు పెద్ద తేడా లేదన్నారు. ఫామ్‌హౌస్‌లో పర్యవేక్షణ ఉంటుంది. జైల్లో పహారా ఉంటుందని చెప్పారు. ఆయన ఓ రకంగా జైల్లో ఉన్నట్లేనని అన్నారు. ప్రజలతో సంబంధాలు లేకుండా కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితంకావడంతో జైలులాంటి జీవితానికి అలవాటుపడ్డారని అన్నారు. కేసీఆర్‌ను ప్రజలు ఓడించడమే పెద్ద శిక్ష అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్ఆయఖ్యలు చేశారు.

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల ప్రక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీలకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటామన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-క్రై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఐఐ÷ు ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

**కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం**

**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్7:** బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

# అందరి సహకారంతోనే నులిపురుగుల నివారణ సాధ్యం

• వైద్యాధికారి డాక్టర్ కవిత



**తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్ట్ 07:** ఆగస్ట్ పదకొండొవ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని, అందరి సహకారంతోనే నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు.ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగుల నివారణ నరసింహులపేట, దంతాలపల్లి రెండు మండలాలలో ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాలు వయసున్న 14,519 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇవ్వాలన్నారు. నులిపురుగులు ఉన్న పిల్లల్లో తరచుగా కడుపునొప్పి అని చెప్పడం,ఆకలి మందగించడం, చదువు పై శ్రద్ధ తగ్గడం,రక్తహీనత,బరువు తగ్గడం,ఎదుగుదల లేకపోవడం అనే లక్షణాలు కనిపిస్తాయని, నులి పురుగులను తరిమేద్దాం – పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని వైద్యాధికారి కవిత అన్నారు. మండల అధికారులతోనే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయడం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో విజయ, ఎంపీఓ అప్సర్ పాషా, ఎంఈఓ శ్రీదేవి, నరసింహుల పేట మండల్ తహసిల్దార్ రమేష్ బాబు,ప్రిన్సిపాల్ స్కూల్ హెడ్మాస్టర్లు,హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ , సుజాత,గ్రామ కార్యదర్శిలు, ఐసిడిఎస్, సూపర్వైజర్లు ,అంగన్వాడి టీచర్లు, పల్లె దావకాన సిస్టర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగినది.

# ఆగస్టు 13న చేయూత పెన్షన్ దారుల చలో ఆలేరును జయప్రదం చేయండి

• ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం రహీంఖాన్ పేట గ్రామంలో విహెచ్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురుకు యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 2007 నుండి మనవీయ కోణంలో పెన్షన్ పెంపు కోసం ఉద్యమాలు నిర్మించి ఫలితాలు రాబట్టడం జరిగిందని దశల వారీగా వి ఎచ్ పి యస్ ఎమ్మార్పీయస్ చేసిన పోరాటాలతోనే పాలక వర్గాలు పెన్షన్లు పెంచడం జరిగిందని ఆగస్టు 13 న ఆలేరులోని వై ఎన్ యస్ గార్డెన్లో చేయూత పెన్షన్ దారుల గర్జన వి ఎచ్ పి యస్, ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని పెన్షన్లు పెంపు కోసం చేయూత పెన్షన్ దారులు గ్రామ గ్రామాన స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో విహెచ్పీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులువృద్ధుల సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ, జిట్ట యాదగిరి, జిట్ట సాయి, గంధమాల ఇస్తారి, బూడిద వీర ముత్తయ్య,పర్రెపాటి నర్సయ్య,బూడిది అబ్బయ్య, బూడిది అబ్బమ్మ, కుంచం వెంకటయ్య, బూడిది లక్ష్మి, బూడిది నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గోవాలో జాతీయ ఓబీసీ మహాసభ.

• ఓ.బి.సి,మహాసభలో ప్రసంగిస్తూన్న

వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్




**తొలి అక్షరం/నర్సంపేట ఆగస్టు 7:** అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు,నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు 2 నిమిషాల సమయం కల్పించినట్లు తెలిపారు.మహాసభ లో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 2023 ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి కుల గణన చేపట్టి బిసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టి నివేదికను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను బిజెపి ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగా గోవా లో జరుగుతున్న ఓబీసీ సమావేశంలో నాకూ అవకాశం కల్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జీ చెన్నూరి రవి ముదిరాజ్,చెన్నారావుపేట మండల నాయకులు మరుపల వీరస్వామి, మేరుగు శంకర్ లింగం,దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, గుండు బాబ్జీ,మద్దెల కొమురయ్య మీరాల కుమారస్వామి,కంచ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రేపోణి గ్రామంలో జన సురక్ష క్యాంపు





**తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్ట్ 07:** ఆగస్ట్ ఏడోవ తారీఖు గురువారం రోజున మహబూబాబాద్ జిల్లాలోని సీ ఎఫ్ ఎల్ – నర్సింహులపేట యూనియన్ బ్యాంక్ దంతలపల్లి వారి ఆధ్వర్యంలో రేపోణి గ్రామంలో నిర్వహించిన జన సురక్ష క్యాంపు కి ముఖ్యఅతిథిగా ఆర్బీ ఆర్ ఐ,ఆర్ యం కమలాకర్ మహబూబాబాద్ జిల్లా ఎల్డి ఎం యాదగిరి ,ఎఫ్ ఐ డీ రవి వర్మ, యూనియన్ బ్యాంక్ బ్యాంకు మేనేజర్ అజయ్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రమేశ్వర్, యూనియన్ బ్యాంక్ తొర్రుర్ మేనేజర్ కిషోర్,బీ ఆర్ ఏం మనీష్ , పంచాయితీ సెక్రటరీ హరి,హాజరై గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఖాతా కలిగి ఉండాలని బ్యాంకు ఖాతా లేని వారికి జన సురక్ష క్యాంపులో భాగంగా అక్కడికక్కడే ఖాతాలో ఓపెన్ చేస్తామని, అలాగే పద్దెనిమిది సంవత్సరాల నుంచి డెబ్బై సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లు సంవత్సరానికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఇరవై రూపాయలు కట్టుకోవాలని,పద్దెనిమిది సంవత్సరాల నుంచి యాభై సంవత్సరాలు లోపు నాలుగువందల ముప్పై ఆరు రూపాయలు బ్యాంక్ ఖాతాలో కట్టుకోవాలని,ఎ పీ వై , సుకన్య సమృద్ధి యోజన పథకం,ఎన్ పీ ఎస్ వాత్సల్య పథకం,సైబర్ క్రైమ్ ,Re KYC గురించి కూడా చాలా క్లుప్తంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ బీసీ పాయింట్ వారిని కూడా తీసుకురావడం జరిగింది. ఎవరికైతే SSS స్కీమ్స్ లేవో వారికి అక్కడికక్కడే ఎన్రోల్మెంట్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నర్సింహుల పేట విడ్స్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ శ్రీను , పాషా , జ్యోతిష్, SHG APM,SHG CC ఉమ, రమణమ్మ, లక్ష్మి, నిరంజన్ బిసి పాయింట్ రమణ, లావణ్య, పద్మ, వెంకటేశ్వర్, శేషిరేక,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కి వినతిపత్రం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంకు చేరుకొని అక్కడ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేసినారు.ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ మొరిగాడి వెంకటేష్, కో కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్ సంయుక్తంగా మాట్లాడుతూ , మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది.ఇప్పుడున్న ప్రభుత్వం ఉద్యమకారులకు ప్రకటించిన హామీలను తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేస్తున్నాము. 250 గజాల ఇంటి స్థలం వెంటనే మంజూరు చేయాలి. ఉద్యమకారులకు హెల్త్ ఇన్సూరెన్స్(ఆరోగ్య భీమా) కార్డులను ప్రకటించాలి. ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆడెపు బాలస్వామి , రాచకొండ జనార్ధన్ , బడుగు జహంగీర్ , పద్మ సుదర్శన్ , మహేందర్ రెడ్డి , గుజ్జ అశోక్ , ఎలగందుల సురేష్ , పూల నాగయ్య , పిక్క శ్రీనివాస్ , కర్రె అశోక్ , కోటగిరి ఆంజనేయులు , ఎండీ మదర్,చిమ్మి అబ్బ సాయిలు ,ఆలేటి భాస్కర్ , మొరిగాడి ఇందిరా , నీలంపల్లి కవిత , చింతకింది సత్యనారాయణ ,ఎస్ నిలయ్యా , సర్వర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.


# వనమహోత్సవం కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా** ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి, సర్వపల్లి, ఆత్మకూరు(ఎం)గ్రామాల్లో వన మాహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ జర్పుల రాములు నాయక్, వనమహోత్సవంలో భాగంగా గురువారం రోజు ఖప్రయిపల్లి గ్రామంలో అబ్కారీ శాఖ ఈత ప్లాంటేషన్ మొక్కలను నాటే క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈత మొక్కను నాటి ప్రారంభించిన ఎంపీడీఓ. అనంతరం సర్వపల్లి,ఆత్మకూరు గ్రామాల్లో మొక్కలు నాటి వాటికి నీరును పోసినారు.వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను బ్రతికించుకోవాలని అన్నారు. మొక్కల పెరుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మనిషి మనుగడకు ఈ మొక్కల పెంపకం ఎంతో అవసరమని అన్నారు.ప్రాణవాయువును అందించే ప్రకృతి దైవం. ఈ వనమహోత్సవం ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి ఒక్కరు నాటిన మొక్కలను చావకుండా చూడాలని కోరారు.ఈ వనమహోత్సవం కార్యక్రమంలో ఎంపిడిఓ జర్పుల రాములు నాయక్, అబ్కారీ సీఐ రవి చంద్రారెడ్డి, అబ్కారీ ఎస్సైలు సత్యనారాయణ, క్రాంతి,అబ్కారీ సిబ్బంది,ఉపాధి హామీ ఏపీఓ బొడిగే రమేష్ గౌడ్, టీఏలు డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, ఎ మల్లేశం, డి నిర్మల, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వివోఏలు, మహిళా సంఘం అధ్యక్షురాల్లు, ఏఫ్ఏలు, ఆశాకార్యకర్తలు,గౌడ సంఘం సభ్యులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న జర్నలిస్ట్ ఐలయ్య

- వారికి ఆర్థిక సహాయం అందించిన తోటి జర్నలిస్టు సంఘ నాయకులు



**తొలి అక్షరం/పెద్దవంగర ఆగష్టు 7:** మండల కేంద్రంలో గంట్ల కుంట గ్రామం లో చింతల ఐలయ్య గత కొద్ది రోజులలో అనారోగ్యానికి గురైన ఐలయ్య హాస్పటల్లో చికిత్స నిమిత్తం డాక్టర్లతో వైద్య పరీక్షలు చేపించుకొనగా వారికి బ్రెయిన్ లో చిన్న ట్యూమర్ రావడం వలన డాక్టర్ల సలహా మేరకు వారికి శస్త్రచికిత్స చేయవలసిందిగా కోరడం జరిగింది అందుకుగాను హైదరాబాద్ లొ నిమ్స్ హాస్పటల్లో వైద్యం కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టు ఐలయ్య ను మండలంలో ఉన్న తోటి జర్నలిస్టులు సంఘ నాయకులు వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించి వారికి మనోధైర్యాన్ని నింపడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టు సంఘ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి.ఉపాధ్యక్షులు రాయారపు రాజు.ప్రధాన కార్యదర్శి తులసి వేణు.కోశాధికారి శ్రీనివాస్. జర్నలిస్ట్ సంఘం నాయకులు పల్లపు శ్రీనివాస్. కందుల బుచ్చన్న. గుల్లపల్లి సదానందం మల్లేష్.మధు.చైతన్య శర్మ. సుదగాని యాకయ్య. పాంగోత్ బాలాజీ. తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట ఖానాపూర్ జోన్ ఎస్‌జి ఎఫ్‌ఐ సెక్రటరీగా కందుల స్వామి



**తొలిఅక్షరం/నర్సంపేట ఆగస్టు 7:** నర్సంపేట పట్టణంలోని స్థానిక బాయ్స్ హై స్కూల్లో నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య అధ్యక్షతన నర్సంపేట జోన్ ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ ఎన్నికలు జరిగాయి నర్సంపేట ఖానాపూర్ మండలాల ఫిజికల్ డైరెక్టర్లు అందరూ నర్సంపేట గర్ల్స్ హైస్కూల్లో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న కందుల స్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికలలో ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎస్ జి ఎఫ్ ఐ సెకరెటరీ సారంగపాణి రిటైర్డ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు రామదాసు ఫిజికల్ డైరెక్టర్లు బానోతు దేవిలాల్ గుండేటి రవీందర్ గౌడ్ జి వెంకన్న కోట రాంబాబు శ్రీలత గొర్రె సుభద్ర శ్రీనివాసు వెంకన్న శ్రీలత రవీందర్ దేవేందర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపహాడు గ్రామంలో గ్రామ దేవతల పండగల నిర్వహణకు నిర్ణయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో ప్రజలు అందరు గుమిగూడి ఏకగ్రీవంగా తీర్మానించుకునీ గ్రామంలో నిర్వహించు గ్రామ దేవతల పడుగలను ప్రకటించారు. తేదీ:10/08/2025 ఆదివారం రోజున చెట్లకిందికి(వనభోజనం) మరియు తేదీ: 17/08/2025 ఆదివారం రోజున పోచమ్మ, మారమ్మ అమ్మవార్లకు బోనాలు నిర్వహించాలని తీర్మానించారని గ్రామ ప్రజలు,గ్రామా ఆడ పడుచులు, యువజన నాయకులు, అన్ని పార్టీల అఖిలపక్ష నాయకులు పాల్గొని అమ్మవార్ల దీవెనలు అనుగ్రహం పొందగలరని కోరుతున్నామని పల్లెపహాడు గ్రామ తాజామాజీ సర్పంచ్ సుబ్బురు వెంకటేష్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసారు.

# కుక్కల దాడిలో వంద గొర్రెల మృతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గురువారం రోజు ఎగ్గిడి సంపత్ గొర్లను కుక్కలు దాడి చేసి 100 గొర్లను చంపినవి. గొర్లను చంపినందున ఆ బాధిత కుటుంబానికి స్వయంగా ఢిల్లీలో ఉన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యకి ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు చరవాణి ద్వారా సమాచారం అందించగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా బాధిత కుటుంబానికి చరవాణి ద్వారా మాట్లాడి ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే తరుపున హార్దిక సహాయం అందజేస్తామని ఆ కుటుంబానికి హామి ఇచ్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.చరవాణి ద్వారా గొర్రెల భాదిత కుటుంబానికి నేను ఉన్నాను ధైర్యాన్ని అందించిన ప్రజా సేవకుడు ప్రజాల మనిషికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన బాధిత కుటుంబీకులు మరియు ఆలేరు పట్టణ ప్రజలు, నాయకులు.

# నేడు జాతీయ చేనేత దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కళలలో చేనేతరంగం ఒకటి. స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది. దేశంలో వ్యవసాయం తర్వాత రెండో అతిపెద్ద ఉపాధి రంగమైన చేనేత రంగంలో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతోంది. ఆ రంగంలో ఉన్న నేతన్నల ఆదాయం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా 2015 లో ప్రకటించింది. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెల్పుతున్న మోత్కూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూదే మదుసుదన్ యాదవ్.

# మహబూబ్ నాయక్ తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

**మహబూబ్ నాయక్ తండా కరోబార్ భూక్య నరేష్**




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండ గిరిజన మహిళలు ఎంతో అంగ రంగ వైభవంగా జరుపుకునే పండుగల్లో సేవలాల్ మహారాజ్ పండుగ అనంతరం వచ్చే తేజ్ పండుగ మండలంలోని వివిధ తండా గ్రామంలో మహిళలు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నాయక్ తండ కరోబార్ భూక్యా నరేష్ మాట్లాడుతూ యువతులు తొమ్మిది రోజులు పాటు ప్రార్థనలు చేస్తూ ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు మాలోతు రమేష్, భూక్యా సురేష్,మాలోటు కల్పన,మౌనిక, స్వరూప, సుధాకర్ తదితరులు ఈ తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 7:** గురువారం న్యూ ఢిల్లీ లోని పార్లిమెంట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,టీపిసిసి అధ్యక్షులుబొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ పోరిక బలరాం నాయక్ లను బీసీ గర్జనలో మర్యాదపూర్వకంగా ప్రత్యేకంగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు కలిసి అనేక విషయాలను చర్చించినట్లు తెలిపారు కేసముద్రంలో పళ్ళు రైళ్లు ట్రైన్స్ ఆపేం దుకు సంబంధించిన రైల్వే అధికారులను కలవడం జరిగింది ఆయనతోపాటు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు...

# విధులకు డుమ్మా కొట్టి తాగి తందనాలు ఆడుతున్న విద్యుత్ అధికారులు






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి ఆత్మకూరు(ఎం), మోత్కూర్, గుండాల మండలాల విద్యుత్ ఏఈలు,మోత్కూర్ ఎడిఈ తో పాటు ఇతర అధికారులు గురువారం రోజు విధులకు డుమ్మా కొట్టి చౌటుప్పల్ దగ్గరలోని సరళ మైసమ్మ దేవాలయం వద్ద విందులో పాల్గొన్నారు.విద్యుత్ కాంట్రాక్టర్లు ఈ విందును ఏర్పాటు చేశారు.కార్యాలయంలో మాత్రం భువనగిరిలో మీటింగ్ ఉంది అని చెప్పినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. భువనగిరి ఎస్ ఇ కార్యాలయంలో సంప్రదిస్తే ఎలాంటి మీటింగ్ లేదని తెలిపారు .

# బిజెపి సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) మృతి

● **బీజేపీ పార్టీకి తీరని లోటు: గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి**



**తొలి అక్షరం/నర్సంపేట ఆగస్టు 7:** నర్సంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్(చిన్న ) అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన విషయం తెలిసి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి,పూలమాల వేసి,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఘన నివాళ్లులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య,శీలం సత్యనారాయణ,రవీందర్ రెడ్డి, కుంభం కోమల్ రెడ్డి,పొదిళ్ల రామచందర్,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బానోత్ రమేష్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత,కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజకుమార్, తప్పెట్ల సతీష్, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లంబాడా గిరిజన మహిళల తీజ్ పండగ ఉత్సవాలు

● **లంబాడి ఐక్యవేదిక (లైవ్ జిల్లా అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్య నాయక్ తండా లో గిరిజన మహిళలు ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ సేవాలాల్ మహారాజ్ పండుగ తర్వాత వచ్చే తీజ్ పండుగ మండలంలోని తండా గ్రామ పంచాయతీలలో మహిళలు తీజ్ ఉత్సాహాలను ఘనంగా జరుపుకోవడం జరిగిందిలంబాడ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు మాలోత్ దేవేం దర్ నాయక్ జాదవ్ మాట్లాడుతూ, యువతులు తొమ్మిది రోజులపాటు ప్రార్థనలు చేస్తూ ఘనంగా నిష్టతో గోధుమ మొక్కలను పెంచడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ ఆధ్వర్యంలో తిజ్ పండుగ ను ఘనంగా నిర్వహిం చడం జరిగింది. పాల్గొన్న అజ్మీర మంగిన నాయక్ తండ మాజీ సర్పంచ్ మాలోత్ సరోజ- వెంకట్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివాలాల్, పెద్ద మనుషులు లాలు, దంజ్య,నవీన్, నాను, బి ఆర్ ఎస్ నాయకులు ప్రవీణ్, విజేందర్, వార్డ్ నెంబర్ వెంకన్న,కాంగ్రెస్ యూత్ నాయకులు సిద్ధు,భద్రు, శంకర్ సూర్య కుమార్, బి ఆర్ ఎస్ యూత్ శ్రీను, రమేష్, వెంకన్న, మాజీ డైరెక్టర్ వీరన్న, తండా పెద్ద చిన్న వాళ్ళు అందరు తీజ్ ఉత్సవాలలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

● **పద్మశాలి చేనేత కార్మికులకు సన్మానం**






**తొలి అక్షరం/పెద్దవంగర ఆగస్టు 7:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వడ్డె కొత్తపల్లి గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ చేనేత కార్మికుల దినోత్సవ ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చేనేత పై ఆధారపడిన వారిని చేనేత యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ పద్మశాలి లకు చేనేత కార్మికులకు సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దవంగర మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లికార్జున చారి. మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భారతదేశంలో ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నారు.తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో ప్రారంభించారు. చేనేత కార్మికులు ఒక చీర నేయడానికి కుటుంబం మొత్తం నెలల తరబడి పని చేయడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం,వీరి యొక్క శ్రమను గుర్తించి వీరికి ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ ఎదునూరి శ్రీనివాస్.అధ్యక్షులు మల్లికార్జున చారి, ప్రధాన కార్యదర్శి రాపోలు శ్రీనివాస్,కోశాధికారి మధుసూదన్ రెడ్డి,ముత్తినేని శ్రీనివాస్, మొర్రిగాడుదుల శ్రీనివాస్, గట్ల లక్ష్మి నారాయణ. గుల్లపల్లి సదానందం, సుభాష్ చంద్రబోస్, గుమ్మడివెల్లి వెంకటేశ్వర్లు. వేముల సత్యనారాయణ. వేముల వెంకటనారాయణ. గుండు శ్రీనివాస్. వేముల రమేష్.తదితరులు పాల్గొన్నారు.

# నేను నీకు రక్ష నువ్వు నాకూ రక్ష మనమందరం దేశానికి రక్ష



**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 7:** మండల కేంద్రంలోనిహైస్కూల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఉప మండల ప్రముఖ్ ఎరనాగి కుమారస్వామి ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్, మున్నా గౌడ్, జంపాల శ్రీకాంత్, స్కూల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు

# కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ సహకారంతో కోరటికల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కోరటికల్ గ్రామంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారు కొరటికల్ గ్రామంలో కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు.అనేక రకాల జబ్బులకు సంబంధించిన మెడిసిన్ ను గ్రామ ప్రజలకు ఉచితంగా అందించారు. అదే విధంగా దీర్ఘకాలిక సమస్య ఉన్నవారు తమ హాస్పిటల్ కు వచ్చి క్యాంపు సమయంలో ఉచితంగా చికిత్స తీసుకోగలరని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ మా గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయుటకు సహకరించిన కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.మరియు హాస్పటల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి,బెజ్జరబోయిన లక్ష్మణ్ ముదిరాజ్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, చామకూర వెంకటస్వామి, చుంచు వీరస్వామి,చుంచు లసమయ్య,చుంచు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ రైల్వే స్టేషన్లో పలు రైలు హాల్టింగ్ కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ

● **మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్లో పలు రైళ్ల రాకపోకల నిలుపుదల విషయంలో జాప్యం జరుగుతున్న అంశంపై కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్ ను రైళ్ల హాల్టింగ్ కు సంబంధించి పూర్తి బాధ్యతలు తనే చూస్తున్నారు. కాబట్టి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ వారిని కలిసి నెక్కొండ రైల్వే స్టేషన్ లో పలు రైళ్ల హాల్టింగ్ కోసం విన్నవించడం జరిగింది. వారు త్వరలోనే ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ పర్మినెంట్ హాల్టింగ్ తో పాటు మరికొన్ని రైళ్ల హాల్టింగ్ కోసం పూర్తి హామీ ఇచ్చినట్లుగా, వారు ఫోన్ ద్వారా తెలియపరచడం జరిగింది. ఎంపీ తో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి గత రెండు మూడు రోజుల నుంచి మాట్లాడుతూ రైల్వే మినిస్టర్ను కలవవలసిందిగా ఎంపీ కి సూచించడం జరిగింది. అందులో భాగంగానే ఎంపీ పోరిక బలరాం నాయక్ రైల్వే శాఖ సహాయ మంత్రి ని కలవడం జరిగింది. త్వరలోనే మనకు పూర్తి రిజల్ట్ వచ్చే అవకాశం ఉంది అని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# మోత్కూర్ కేంద్రంగా అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందచేత

● **బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్ రామాచంద్రరావుకీ వినతిపత్రం అందచేసిన బిజెపి నాయకులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం రోజు జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డికి మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుకి వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రం అందజేసిన వారిలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, పోచం సోమయ్య,కూరాకుల వెంకన్న, దయ్యాల కుమారస్వామి యాదవ్, మోత్కూరు రూరల్ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, అడ్డగూడూరు మండల అధ్యక్షులు ననుబోతు సైదులు, ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీమిడి తిరుమలరెడ్డి, సిహెచ్ నాగయ్య, మహేశ్వరం సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు రక్షణగా పోలీసు వ్యవస్థ ముందు ఉంటుంది

● **విద్యార్థులు స్నేహ భావంతో మెలగాలి: ఎస్ఐ నాగరాజు**

● **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్**







**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** విద్యార్థినిలపై ఈవిటీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని విద్యార్థులు స్నేహభావంతో ముందుకు పోవాలని స్థానిక ఎస్ఐ నాగరాజు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినీలతో స్థానిక ఎస్సై పోలీస్ స్టేషన్ సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ఆడపిల్లలకు రక్షణగా పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా ముందు ఉంటుందని విద్యార్థి నీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఈవిటీజింగ్ ర్యాగింగ్ భూపాల్ పాడిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆడపిల్లలు ధైర్యంగా అన్ని రంగాల్లో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శనగొండ రాము శ్రీను సంతోష్ నవదీప్ కార్తీక్ అక్షిత అలేఖ్య తేజశ్రీ హారిక అనుప్రియ శ్రేష్ఠ శివాని తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పేరిట ఆనాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి...

**● నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** ఆకలిచావులు, యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టిన ఇందిరమ్మ రాజ్యం తెలంగాణలో మళ్లీ రాజ్యమేలుతోంది. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేశారు.ఎన్నికల తరువాత హామీలు అమలు చెయ్యలేక చేతులెత్తేశారు.అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది.రాష్ట్ర ఆదాయమంతా ఆంధ్రా నాయకులకే దోచిపెడుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యేనే చెప్పారు.రేవంత్ రెడ్డి కమిషన్ల కక్కుర్తితో రాష్ట్రం దివాలా తీసింది.చంద్రబాబు నాయుడు డైరెక్షన్ లోనే సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ సర్కార్ బీసీలను నమ్మించి తడిగుడ్డతో గొంతు కోస్తున్నది.కావాలనే మొదటి నుంచి ఏదో ఒక తిరకాసు పెడుతు కాలయాపన చేస్తున్నారు.రిజర్వేషన్ల అమలుకు కీలకమైన కులగణన సర్వే మొదలు బిల్లులు, తాజా ఆర్డినెన్స్ వరకు ఉద్దేశపూర్వకంగా అన్నింటిని ఏదో ఒక వివాదంలో పడవేస్తున్నది.బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేకపోవడమే అందుకు కారణమని స్పష్టంగా తెలుస్తోంది.అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉండగానే ఇటీవల ఆర్డినెన్స్ తీసుకురాగా, ఇప్పుడు ఆ ఆర్డినెన్స్‌ను పక్కనపడేసి, రాజకీయ లబ్ధి కోసం బిల్లుల ఆమోదం పేరిట లో ఢిల్లీ టూర్ డ్రామాకు తెరదీయడమే ప్రత్యక్ష తార్కాణం....కులగణన తప్పిదాలపై అధికార కాంగ్రెస్ పార్టీ నేతలే ప్రభుత్వాన్ని నిలదీశారంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వం గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయి.మరి విద్య, ఉద్యోగాల్లో ఆర్డినెన్స్ కావాలని ఎందుకు పంపలేదు?బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలి.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్ వేమవరం సుధీర్ బాబు గోరిగే నరసింహ పున్న వెంకటేశం ఎండి ఆమీర్ మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య జిల్లా నాయకులు బద్దుల .రమేష్ ఎస్.కె చాంద్ సార్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మిరియాల మల్లేష్ బొడ్డు అన్నయ్య కేస వీరస్వామి ఆవుల నరేందర్ ఎడ్ల రామచంద్రారెడ్డి ఎండి అజాజ్ బొడ్డుపల్లి రాజు లవణం ఉపేందర్ పులిపలుపుల వీరస్వామి ఎండి మోసబ్ నల్ల సైదులు బాసాని రాజు నోముల లింగస్వామి కర్రె శ్రీను రెమదాల వెంకన్న కుక్కు సాయి వంగాల బాబు గట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 11వ తేదీన చిట్యాలలో జరిగే పెన్షన్దారుల సదస్సును జయప్రదం చేయండి



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** రామన్నపేట మండలం లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేడి శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత కార్మికులకు కల్లుగీత కార్మికులకు 2000 పెన్షన్ను 4000 లకు పెంచుతామని, వికలాంగుల పెన్షన్ 6000కు పెంచుతానని. నరాలు చచ్చుబడి లేవలేనటువంటి వికలాంగులకు 15000 పెన్షన్ ఇస్తామని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు గడుస్తున్న వారి పెన్షన్ గురించి మాట్లాడడం లేదని గుర్తు చేశారు. చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 11వ తేదీన చిట్యాల మండలం బి.ఎన్.రెడ్డి ఫంక్షన్ హాల్ లో నకిరేకల్, మునుగోడు ఉభయ నియోజకవర్గాల సదస్సును ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు కావున ప్రతి గ్రామము నుండి కల్లుగీత కార్మికులు చేనేత కార్మికులు వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ పెన్షన్ సాధించుకునే ఉద్యమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ పెన్షన్ దారుల పెన్షన్ పెరిగేంతవరకు పద్మశ్రీ కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులకు ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పూర్తి బాధ్యత తీసుకొని అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈర్ల పెల్లి మల్లయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, సీనియర్ నాయకులు మేడి శంకరయ్య మాదిగ, గ్యార కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ సింగపంగా నరసింహ మాదిగ కర్రే శ్రీను మంకాల శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని కోరటికల్ గ్రామంలో గల అంగన్వాడీ,ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న, యూత్ నాయకులు గాడిపల్లి ఉదయ్ కుమార్ మరియు కోల సోమేష్, పల్లపు విజయ్ విద్యార్థులకు రాఖీ పౌర్ణమి పండుగ విశిష్టతను మరియు పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ పండుగ రోజున అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముల్లు ఒకరికొకరు రాఖీ కట్టుకొని, ఆడబిడ్డలు అందరూ వారి సోదరులను ఆశీర్వదించుకుంటూ నీకు నేను రక్ష, నాకు నువ్వు రక్ష,మనిద్దరం మన దేశానికి, ధర్మానికి, సంస్కృతికి రక్ష అని అనుకుంటూ రక్షబంధనం జరుపుకోవాలని వివరించారు. అలాగే పాఠశాలలో కూడా బాలబాలికలందరూ సోదర సోదరీమణుల భావంతో మెలగాలని, ఒకరికొకరు ఏ విషయంలోనైనా సోదర సోదరీమణుల భావంతోనే పరస్పరం సహకరించుకోవాలని వివరించి బాల బాలికలందరికీ రాఖీ కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశ్విని, ఉపాధ్యాయులు చిన్నం స్వామి, రవి కుమార్,వర ప్రసాద్,శ్రీనివాసా చారి,వెంకటేష్, వీణా, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మికళ,విజయ, గ్రామ యువకులు నాగుల నరేష్, సొప్పరి సాయి,పబ్బతి భాను, పబ్బతి బాలు, చామకూర దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పని చేస్తున్నా ఇబ్బందులకు గురిచేస్తున్నారు





**- జిల్లా ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది**

**తొలి అక్షరం/ములుగు ఆగస్టు 07 :** జిల్లా ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందిని విధులు సరిగా నిర్వహించడం లేదని సూపరిండెంట్ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.30 పడకలు ఉన్నప్పటి డ్రెయినేజీ పైపు లైను 200 పడకలుగా మారినప్పటికీ అదే డ్రైనేజీ వ్యవస్థ ఉండడం తో ఎన్ని సార్లు శానిటేషన్ సిబ్బంది పనిచేసినా సూపరిండెంట్ ఇబ్బంది పెడుతున్నారని,అంతేకాకుండా సిబ్బందిలో కొంతమందిని మెడికల్ కాలేజీకి తరలించి జిల్లా ఆసుపత్రిలో 500 వరకు ఓపీ ఎక్కవ కావడ వల్ల ఉన్న కొద్దిమంది సిబ్బందితో అధిక పనిచేపిస్తుడం జరుగుతుందన్నారు. **డ్రైవర్ పెత్తనం:** సూపరిండెంట్ డ్రైవర్ శానిటేషన్ సిబ్బందితో వ్యక్తిగత పనులు చేయాలని లేకుంటే సూపరిండెంట్ తో చెప్తానని బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు తెలిపారు.జిల్లా ఆసుపత్రిలో ఇప్పటివరకు టి.వి.వి.పి సిబ్బందితోనే పని చేయిస్తున్నారని కొత్తగా ఎవరు రాకపోవడంతో పని భారం మాపై మోపుతున్నారు పేర్కొన్నారు. శానిటేషన్ సిబ్బంది యొక్క శ్రమ దోపిడీ చేస్తూ.. సరిగా విధులు నిర్వహించడం లేదని నిందలు మోపడం సరిపడ సిబ్బందిని నియమించాలని, మమ్ములను బెదిరింపులకు గురిచేస్తున్న వారిపట్ల ఉన్నతాధికారులు దృష్టి పెట్టి మాకు న్యాయం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **సూపరిండెంట్:** సూపరిండెంట్ ను వివరణ కోరడానికి చరవాణి ద్వారా సంప్రదించగా వారు అందుబాటులోకి రాలేదు **శానిటేషన్ సూపర్వైజర్ :** చరవాణి ద్వారా సూపర్వైజర్ వేణును సంప్రదించగా ఆసుపత్రిలో అధిక ఓపీ సేవల కారణంగా కొద్దిమంది సిబ్బందితో పనిచేయడం కష్టంగా మారిందని,ఉన్న వారితోనే శానిటేషన్ చూపిస్తున్నపటికీ మా అడ్మినిస్ట్రేషన్ అధికారుల ద్వారా మాకు నోటీసులు పంపంచి ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.సరిపడా సిబ్బందిని నియమించి సమస్యలను పరిష్కరించాల్సిన సూపరిండెంట్ మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని చరవాణి ద్వారా తెలిపారు.

# భూదాన్ పోచంపల్లి నూతన మండల కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో కుమ్మరి శాలివాహన సంఘ భవనము నందు గురువారం రోజు పోచంపల్లి నూతన మండల కమిటీని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారు భూదాన్ పోచంపల్లి మండలం అధ్యక్షులు వంగూరి రాజు, గౌరవ అధ్యక్షులు శనిగారం ఇస్తారి, వంగూరి పెంటయ్య ఉపాధ్యక్షులు గుండాల లింగ స్వామి, మరిపాల రమేష్, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి వెంకటేశం, కొల్లూరి భాస్కర్, కోశాధికారి కామిశెట్టి రాజు సభ్యులుగా వంగూరి బాలయ్య, గంగాధరి సత్తయ్య, మరిపాల సోమయ్య, నడికుడి వీరయ్య, బండారి రాములు తీగుళ్ల బాలరాజు శనిగారం రమేష్ వీరితోపాటు కుమ్మరి శాలివాహన టౌన్ అధ్యక్షులు వంగూరి పెంటయ్య ఉపాధ్యక్షులు వంగూరు బాలయ్య కార్యదర్శి వంగూరి పాండు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమమును వంగూరి పెంటయ్య సభాధ్యక్షతన నిర్వహించినారు. ముఖ్య అతిథులుయాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్లతో యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు గుమ్మడెల్లి రమేష్, చినగారి కృష్ణ, తాడూరి గణేష్, తాడూరి ఆంజనేయులు డిసిఎం, చినగారి బలరాం, తాడూరి రాజ్ కుమార్, జీవిలీకపల్లి విటల్, జీవిలికపల్లి వెంకటేష్ ,భువనగిరి మండల కమిటీ నుండి కొయ్యడ లక్ష్మయ్య లు పాల్గొన్నారు. వీరితోపాటుఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర విభాగం నుండి రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం , రాష్ట్ర కుమ్మరి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు రాచకొండ కిష్టయ్య,రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య , రాష్ట్ర కుమ్మరి సంఘం వృత్తిదారుల అధ్యక్షుడు గుండాల గోవర్ధన్ మరియు భూదాన్ పోచంపల్లి మండల గ్రామాల కుమ్మరి సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్, ప్యాడ్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ

**- ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలి:జాన్ వెస్లీ, వల్లందాస్ సుధాకర్...**

**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 7:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లోని చైతన్య నగర్ కాలనీ లో గల ప్రభుత్వ పాఠశాలలో గురువారం పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ జన్మదినం సందర్భంగా 30 మంది విద్యార్థిని విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్, ప్యాడ్స్,డ్రాయింగ్ పెన్సిల్స్,పెన్నులు, పెన్సిల్,వాటర్ బాటిల్స్,పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా,పాస్టర్స్ లీడర్స్ కమిటీ,నాయకులు జాన్ వెస్లీ, పాస్టర్ సుధాకర్,లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవాటు చేసుకోవాలని,, పెళ్లి రోజులు పుట్టినరోజులు వృధా ఖర్చు పెట్టకుండా నిరుపేదలకు సహాయ సేవ కార్యక్రమాలు చేపట్టాలని యువతకు వారు పిలుపునిచ్చారు ,,హెచ్ ఎం టి రమేష్,మాట్లాడుతూ బనిశెట్టి విజయ , పుట్టినరోజు, విద్యార్థుల మధ్య జరుపుకోవడం వారికి కావాల్సిన సహాయం అందించడం తో ఆనందం వ్యక్తం చేశారు,, పిడిఎస్-ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ వెంకటేష్ లు మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, ఉదయమే లేసి చదువుకోవాలని, రన్నింగ్ వ్యాయామాలు చేయాలని, సేవ గుణాన్ని అలవాటు చేసుకోవాలని, కష్టపడి పట్టుదలతో చదువుకోవాలని, తల్లిదండ్రులకు సమాజానికి దేశానికి, ఒక మంచి పేరు తీసుకురావాలని అన్నారు, రాబోయే రోజుల్లో, ఆ దేవుడి దయ, ప్రజల దీవెనలు, మాకు ఉంటే,ప్రపంచమంతా సేవ కార్యక్రమం చేపట్టతామని వారన్నారు ఈ కార్యక్రమానికి ,ఎం కపిల్, జే జోష్న , వల్లందాస్ కల్పన, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# పాలడుగు పంచాయతీ కార్యదర్శిని మరియు గిర్దావర్‌ని సస్పెండ్ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు పంచాయతీ కార్యదర్శిని మరియు మోత్కూరు గిర్దావర్ ని గురువారం రోజు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు.కల్యాణలక్ష్మి చెక్ అనర్హులకు ఇవ్వటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ దృష్టికి రాగానే వెంటనే విచారణ జరిపించాలని భువనగిరి ఆర్డీఓకి ఆదేశాలు జారీచేశారు. తహసీల్దార్ ఆర్డీఓ నివేదికల ప్రకారం కనీసం సమగ్ర విచారణ జరపకుండా కల్యాణలక్ష్మి మంజూరికి కారణం అయ్యారని, వారి నివేదిక ఆధారంగా పంచాయతీ కార్యదర్శిని మరియు గిర్దావర్ ని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇలాంటి తప్పులు ఎవరు చేసినా వారిని సహించేది లేదని హెచ్చరించిన కలెక్టర్ హనుమంతరావు.



# కంగ్రాట్యులేషన్స్ అహ్మద్ మాస్టర్

**● నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు అందుకున్న అహ్మద్ ఖాన్ మాస్టర్‌ను అభినందనలు తెలిపిన కవిత**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 07:** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని విజయవాడ పట్టణం లో వైఎంసీ అకాడమీ అధ్వర్యంలో జరిగిన నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు ఫంక్షన్ లో మార్షల్ ఆర్ట్స్ విభాగం లో అవార్డు పొందిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ను బుధవారం రోజు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సన్మానించారు. హైదరాబాద్ బంజారా హిల్స్ లోని తన నివాసం లో అహ్మద్ ఖాన్ మాస్టర్ ను ఆహ్వానించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తు లో ఇంకా ఇలాంటి అవార్డు లు ఎన్నో పొందాలని అన్నారు. కుంగ్ ఫు లో చిన్నారులకు, ఆడపిల్లలకు శిక్షణ ఇస్తూ వారిని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో పేరు తీసుకొచ్చే విదంగా తీర్చిదిద్దుతునందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ కవిత ను కలిసిన వారిలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా మాజీ కన్వీనర్ అర్చన సేనాపతి, తెలంగాణ జాగృతి షాద్ నగర్ కన్వీనర్ యండి. ముస్తఫా, ఇర్ఫాన్ ఖాన్, సమీర్ బేగ్, ఆవుల రమేష్, జంగం శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం: డాక్టర్ రమ్య



**తొలి అక్షరం/నరసింహుల పేటఆగస్టు 07:** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య నరసింహులపేటలోని స్థానిక అంగన్వాడీ సెంటర్ సమావేశంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అర్ధగంటలోపే తల్లిపాలు పట్టించాలని ఆపాలు బిడ్డకి అన్ని రకాల వ్యాధుల నుండి రక్షణ కవచముగా తోడ్పడునని వైద్యాధికారి రమ్య అన్నారుగర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లల తల్లులకి అంగన్వాడీ టీచర్లకి వైద్య సిబ్బందికి ఆయాలకు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లలిత నిర్మల స్రవంతి శ్రావణి . సువాసిని. విమల. రమ ఏఎన్ఎం ప్రసన్నకుమారి కృష్ణవేణి. తోపాటుతదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బోనాల పండుగ



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** రామన్నపేట మండలం పరిసర గ్రామాల్లో బోనాల పండుగ ఘనంగా జరిగినది రామన్నపేట మండల కేంద్రంలో బీసీ కాలనీలో బోనాల పండుగ ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అమ్మవారికి తమ యొక్క మొక్కులను చెల్లించినారు

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**- మండల వ్యవసాయ అధికారి వీరా సింగ్**

**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 07:** మరిపెడ మండలం 2025-26 సంవత్సరం గాను సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు రైతులకు సబ్సిడీ లో కలవు దీనిలో మరిపెడ మండలానికి 26 పవర్ స్ప్రేయర్ (పెట్రోల్ పంపు )11 ట్రాక్టర్ రోతోవేటర్ మొదటి విడతగా మండలానికి కేటాంచడం జరిగింది.సబ్సిడీ వివరాలు సన్న, చిన్న కారు మరియు ఎస్టి, ఎస్సీ, జనరల్ మహిళా, రైతులకు 50% సబ్సిడీ ఇతర పెద్ద రైతులకు 40%సబ్సిడీ వర్తించును కావలసినవారు మీ వ్యవసాయా విస్తీరణ అధికారి (ఏ ఈ ఓ) వద్ద అప్లికేషన్ చేసుకో గలరు రైతు డాకుమెంట్స్అప్లికేషన్ ఫార్మ్, ఫొటోస్-పాసుపోర్టు సైజు1.పట్టా పాసుబుక్ జిరాక్స్2.ఆధార్ కార్డు జిరాక్స్3.బ్యాంకు అకౌంట్ జిరాక్స్4.రోటోవేటర్ కి ట్రాక్టర్ రేషన్ కార్డు జిరాక్స్ తో వ్యవసాయ విస్తీరణ అధికారి కి సంప్రదించండి.

## గౌడ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 7:** గౌడ యువజన విభాగం మరిపెడ మండల కమిటీని ఎన్నిక జిల్లా గౌడ బాధ్యులు లింగాల.మహేష్ గౌడ్, గంధసిరి.కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిళ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బండి.దీపక్ గౌడ్ పాల్గొని మండల కమిటీని ప్రకటించారు.మరిపెడ మండల కమిటీఅధ్యక్షులు గా గుండగాని.రంగనాథ్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గా గండి.భార్గవ్ గౌడ్ ఉపాధ్యక్షులు గా సోమగాని.సాయి కుమార్ గౌడ్ కార్యదర్శిగా తండ.సతీష్ గౌడ్ సహయ కార్యదర్శి గా గాదెగాని.నరేష్ గౌడ్ కోశాధికారి గా రాంపల్లి.రంజీత్ గౌడ్ కార్యదర్శులు గా గంధసిరి.వేణు గౌడ్ ,సందీప్ గౌడ్,అశోక్ గౌడ్,అవినాష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మరిపెడ పట్టణ కమిటీఅధ్యక్షులు గా గుండగాని.నరేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గా వినోద్ గౌడ్ ఉపాధ్యక్షులు గా మహేష్ గౌడ్ కార్యదర్శి గా రాజశేఖర్ గౌడ్ ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ నాయకులు బోడపట్ల.సతీష్ రాంపల్లి.కపిల్,బోడపట్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# మాపై "నక్సలైట్ల" ముద్ర వేశారు..!

**● మా ఫోన్లను ట్యాపింగ్ చేశారు ● షాద్ నగర్ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన నేత రఘునాయక్ ● ఎన్నికల్లో గెలవకుండా.. మా ప్రత్యర్థులే ఈ పని చేశారు ● సిట్ సంస్థ దర్యాప్తులో ఆధారాలు ఇచ్చాం.. ● గత ఎన్నికల్లో 20 వేలకు పైగా ఎమ్మెల్యే శంకర్ కు మెజార్టీ తగ్గడానికి కారణం కూడా ఇదే ● షాద్ నగర్ డిక్టేటర్లుగా చలామణి అయ్యేందుకే ఫోన్లు ట్యాపింగ్ ● నీచంగా మా ఫోన్లు విన్నా.. మీ ఎత్తుగడలు పారలేదు ● మీరు చేసిన పనికి శిక్ష అనుభవించక తప్పదు**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 07:** గత ఎన్నికల సందర్భంగా మా రాజకీయ ప్రత్యర్థులే మా ఫోన్లను ట్యాపింగ్ చేయించారు.. సిగ్గు లేకుండా మాపై నక్సలైట్లు, తీవ్రవాదులు అనే ముద్ర వేసి మా ఫోన్లలో రహస్యాలు వినేందుకు బరితెగించారు. తగుదునమ్మా అని మీడియా ముందు మా గోడు వెళ్ళబోసుకుంటే కొందరు ఎగిసిఎగిసి పడ్డారని.. త్వరలోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఓ కొలిక్కి రాబోతుందని దీనికి కారణమైన కొందరు శిక్ష అనుభవించక తప్పదని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్ లు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో తమ రాజకీయ ప్రత్యర్థులు గత ఎన్నికల్లో తమ ఫోన్లను ట్యాపింగ్ చేయించారనీ ఇది దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. రాజ్యాంగం తమకు ఇచ్చిన హక్కును భంగపరిచే అధికారం ఎవరికి లేదన్నారు. భారతదేశ సార్వభౌమత్వానికి ఆపద రాకుండా, శాంతిభద్రతలు విచ్చిన్నం కాకుండా పోలీసులు తీసుకునే ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా నక్సలైట్లు, తీవ్రవాదులు, ఇంటర్నేషనల్ మాఫియా కదలికలను పసిగట్టేందుకు ప్రభుత్వం వాడుకునే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తమపై నక్సలైట్లుగా వారి సానుభూతిపరులుగా లేదా ఇంటర్నేషనల్ మాఫియా, తీవ్రవాదుల ముద్ర వేసి తమ ఫోన్ నంబర్లను కొందరికి అప్పగించి వారి ద్వారా తమ కార్యకలాపాలను ఫోన్ల ద్వారా విన్నారని ఇది ఎంతో దుర్మార్గం అని పేర్కొన్నారు. ఇలాంటి వాళ్లకు భవిష్యత్తులో ఎలాంటి శిక్ష పడితే బుద్ధి వస్తుందో అదే జరగబోతుందని పేర్కొన్నారు. తాము బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో సిట్ దర్యాప్తు సంస్థను కలుసుకొని తమ అభిప్రాయం (రఘునాయక్, బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి) తెలియజేయడం జరిగిందని కొన్ని ఆధారాలు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. తమ రాజకీయ ప్రత్యర్థి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తమకు అనుమానాలు ఉన్నాయని వారే ఇదంతా చేయించారని గతంలో మీడియా ముందు చెప్పిన విధంగానే ఒక అభిప్రాయాన్ని సైతం దర్యాప్తు సంస్థ దృష్టికి తీసుకెళ్లామని ఆ కోణంలో కూడా విచారణ జరిపితే నిందితులెవరో తెలిసిపోతుందని వారు పేర్కొన్నారు. **మా ఫోన్లు వింటే ఎవరికి లాభం..?** కాంగ్రెస్ పార్టీలో మా ఫోన్లు వింటే ఎవరికి లాభమో ప్రజలు గమనిస్తున్నారని, గత ఎన్నికల్లో తమ రాజకీయ ప్రత్యర్థులు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ఆసరాగా చేసుకొని ఎన్నికలకు 15 రోజుల ముందు నుండి తమ ప్రతి కదలికను ఫోన్ సమాచారాన్ని సేకరించారని పేర్కొన్నారు. అంతేకాదు గత ఎన్నికల్లో తమ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కు కచ్చితంగా 20,000 మెజార్టీ తగ్గిందని దీనికి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు ఎన్నికల్లో కూడా అప్పటి అభ్యర్థి ప్రతాప్ రెడ్డికి కూడా చాలా మోసం జరిగిందని అప్పట్లో కూడా ఆయన ఓటమికి ప్రధాన కారణం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అని రఘునాయక్ పేర్కొన్నారు. "నాయకులు పార్టీలు మారవచ్చని పౌరుల హక్కులు మాత్రం మారవన్న" విషయాన్ని గుర్తుంచుకోవాలని రఘునాయక్ పేర్కొన్నారు. **డిక్టేటర్లుగా చలామణి..** షాద్ నగర్ నియోజకవర్గంలో గతంలో కొందరు నాయకులు డిక్టేటర్లుగా చలామణి అయ్యేవారని గుర్తు చేశారు. తమకు షాద్ నగర్ లో ఎవరు ఎదురు చెప్పవద్దు, ఎవరు తమను విమర్శించవద్దు, ఎవరు మా జోలికి రావద్దు, ఎవరు తమ అధికారాన్ని దూరం చేయకూడదు అనే పెడ ధోరణితో డిక్టేటర్లుగా చలామణి అయ్యారని, కానీ తాను ఒకటి తలుచుకుంటే దైవం మరొకటి తలుచుకుందని ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని రఘునాయక్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏం చేసినా నడుస్తుందని భావనతో కొందరు డిక్టేటర్షిప్ చేశారని దానిని ప్రజలు గొయ్యి తీసి పాతి పెట్టారని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ఏ మొహం పెట్టుకుని ప్రజల్లో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరుగుతున్నారో వాళ్లకే తెలియాలని రఘునాయక్ ఘాటైన విమర్శలు గుప్పించారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే. చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శించే ముందు నీ స్థాయి తెలుసుకో

**తెలివి ఉండే విమర్శలు చేస్తున్నావా..?**
**పొద్దున ఓ మాట "రాత్రికి మరో మాట" మాట్లాడే వాళ్ళం మేం కాదు**
**నీకు రాజకీయ బిచ్చం పెట్టింది కాంగ్రెస్సే..**
**కాంగ్రెస్ చేసే అభివృద్ధి చూస్తే బిఆర్ఎస్ కు కళ్ళు మండుతున్నాయి**
**షాద్ నగర్‌లో గత పదేళ్లుగా "ప్రైవేట్ సైన్యం" ఎవరిదో ప్రజలకు తెలుసు**
**పోలీస్ స్టేషన్లు, రెవిన్యూ కార్యాలయాలను అడ్డాగా చేసుకున్నది మీరు కాదా..?**
**కాగితాలకే పరిమితం చేసిన బిఆర్ఎస్ అభివృద్ధిని.. కార్యాచరణకు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే శంకర్ దే..!**
**అన్ని ఆధారాలు చూపిస్తాం అభివృద్ధి మంత్రంతోనే మిమ్మల్ని రాజకీయంగా దెబ్బ కొడతాం**
**షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం**





**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 07:** షాద్ నగర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు నటరాజ్ తెలివి ఉండి మాట్లాడుతున్నాడా లేక తెలివి లేక మాట్లాడుతున్నాడా? ప్రజలకు అర్థం కావడం లేదని కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి కళ్ళు మండి అవాకులు చవాకులు పేలుతున్న బిఆర్ఎస్ నాయకులకు తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న అభివృద్ధిని చూసి రాజకీయంగా దెబ్బ కొడతామని అడ్డగోలుగా నోరు పారేసుకోమని షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు హితవు పోలికారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ యువ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు అందేమోహన్, మైనార్టీ నేత ముబారక్ అలీఖాన్, పటేల్ రోడ్డు షర్ఫుద్దీన్, నీరటి వాసు, యాదగిరి యాదవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఫరూక్ నగర్ లో నటరాజ్ ఇంటి ముందే ఉన్న పాఠశాలను కూల్చివేసి నేలమట్టం చేశాక స్థానిక ప్రజలు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే శంకర్ వద్దకు వచ్చి మొరపెట్టుకుంటే వెంటనే రెండు కోట్లు మంజూరు చేయించిన సంగతి నటరాజు మర్చిపోయినట్టు ఉన్నారని చెన్నయ్య తదితరులు విమర్శించారు. రాత్రికి ఒక మాట పొద్దున ఒక మాట చెప్పే వాళ్ళు కాంగ్రెస్ నాయకులు కాదని ఆ విషయం పట్టణ ప్రజలకు నటరాజ్ గురించి బాగా తెలుసు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణంలో 29 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తూ ఉంటే బిఆర్ఎస్ నాయకులకు కంటగింపుగా ఉందని పేర్కొన్నారు. ఫరూక్ నగర్ లో అంగన్వాడి భవనం శిథిలమైపోయి చిన్నారి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అక్కడ ఫ్లోరింగ్ పనులు చేపట్టినా అది కూడా కంటగింపుగా మారిందని అన్నారు. అదేవిధంగా కొన్ని వార్డుల్లో నిన్న మొన్న జరిగిన పర్యటనల సందర్భంగా అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. తాము స్టేడియాన్ని నిధులు తెచ్చి నిర్మించగా ఆ తర్వాత ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వచ్చి ఆయన హయాంలో ప్రారంభోత్సవం చేస్తే ఎవరైనా ఏమైనా అన్నారా అని వారు ప్రశ్నించారు. అదేవిధంగా ప్రతాప్ రెడ్డి చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాల విషయాల్లో ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యేలు పనులు చేసినప్పుడు తామేమి విమర్శించలేదని పేర్కొన్నారు. కేవలం టిఆర్ఎస్ అభివృద్ధి గత పది ఏళ్లలో పేపర్లకే పరిమితమైంది తప్ప ఎక్కడ మంజూరీలు లభించలేదని టెక్నికల్ సాంక్షన్స్ లేవని వారు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వస్తే చూపిస్తామని అన్నారు. **నీకు తెలివి ఉండే మాట్లాడుతున్నావా..?** బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్ మాట్లాడుతున్న మాటలను చూస్తే ఏమనాలో అర్థం కావడం లేదని కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ముబారక్ అలీ ఖాన్, యువ నాయకులు అందే మోహన్, దిలీప్ ఘాటుగా విమర్శించారు.నిన్న జరిగిన మీడియా సమావేశంలో నటరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ లో కొందరు ప్రేలాపనలు చేశారని అన్నారు. అభివృద్ధి వారు చేసింది అయితే తాము చెప్పుకుంటున్నామని అంటూ ఎవరికో పుడితే ముద్దాడుతున్నట్టు కాంగ్రెస్ యవ్వారం ఉందని చెప్పడం కాంగ్రెస్ నాయకులు తప్పు పట్టారు. ఇలాంటి మాటలు నటరాజ్ తదితరులకు శోభాయమానం చేకూర్చావని అన్నారు. నటరాజ్ కు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయం మర్చిపోవద్దని సమాధానం చెప్పారు. బిఆర్ఎస్ ఆరోపించినట్టుగా ఎవరికి పుడితే ఎవరు ముద్దాడారో ఏ పార్టీ నాయకులు ముద్దాడారో పట్టణ ప్రజలకు గమనిస్తున్నారని అని ఎద్దేవా చేశారు. ఇలాంటి మాటలు మాట్లాడితే తాము కూడా ఇంకా ఎన్నో మాటలు మాట్లాడగలమని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. నిన్న మీడియా సమావేశం లో కాంగ్రెస్ పార్టీని విమర్శించిన మరో తాజా మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహులు కూడా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏ పార్టీ బీఫామ్ నుండి గెలిచారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ భిక్షం పెడుతున్నది ఎవరు దాని పునాది ఏమిటో తెలుసుకోవాలని ఇంకిత జ్ఞానం లేకుండా మాట్లాడకూడదని హితవు పలికారు. **ప్రైవేట్ సైన్యం గురించి మీరా చెప్పేది..?** షాద్ నగర్ లో గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న సమయంలో అది చేజారిన తర్వాత కూడా ఎవరు ప్రైవేటు సైన్యంగా చలామణి అవుతున్నారు ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ పట్టణ నాయకులు విమర్శలు గుప్పించారు. ప్రైవేట్ సైన్యాలు మందలు మందలుగా గుంపులు గుంపులుగా ఎవరు ఎక్కడ ప్రతిదానికి ఎలా తిరుగుతున్నారో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. ప్రైవేటు సైన్యాలను వెనుక వేసుకుని కొంతకాలంగా పట్టణంలో అనేక కార్యక్రమాలకు ప్రైవేట్ సైన్యంగా చలామణి అయి ఎవరు తిరుగుతున్నారు ప్రజలు గమనిస్తున్నారని, తాము వీర్లపల్లి శంకర్ సైన్యంగా ఆయన వెంటే ఉంటామని అభివృద్ధి పనుల్లో చేదోడు వాదోడుగా నిలుస్తామని అంతేతప్ప ప్రైవేట్ సైన్యంగా చలామణి అయ్యే కర్మ తమకు పట్టలేదని దెప్పి పొడిచారు. గతంలో కొన్ని ప్రైవేటు సైన్యాలు నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాలు ఇతర ప్రభుత్వ సంస్థలలో మఖం వేసిన ప్రైవేటు సైన్యం గురించి ప్రజలు కథలుగా చర్చించుకున్నారని అందుకే ప్రజలు విసిగి వేసారి కాంగ్రెస్ పార్టీని గత ఎన్నికల్లో గెలిపించారన్న విషయం మర్చిపోకూడదని పేర్కొన్నారు. "వీర్లపల్లి శంకర్ అతడే ఒక సైన్యం" అని ఆయన వెంట నియోజకవర్గ ప్రజలు అన్ని వర్గాలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రైవేటు సైన్యం గురించి ప్రభుత్వ శాఖల్లో హాజమాయిషి గురించి చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పలువురు యువ నాయకులు అందే మోహన్, ముబారక్ ఖాన్, దిలీప్ తదితరులు సవాల్ విసిరారు. **బిఆర్ఎస్ నాయకుల పని రాళ్లు విసిరేదే..!** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి, వార్డుల్లో చేస్తున్న పర్యటనలు చూసి బిఆర్ఎస్ పార్టీకి కడుపు మండుతుందని ఓర్చుకోలేకపోతున్నారని కాంగ్రెస్ నాయకులు చెన్నై తదితరులు విమర్శలు గుప్పించారు. తాము అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక తమపై నిందారోపణలు చేస్తూ రాళ్లు విసరడం బిఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకుల పని రాళ్లు విసిరేదేనని అభివృద్ధి వారికి కనిపించాలని ఆరోపించారు. తమ అభివృద్ధి చూసి ఓర్వలేక రాళ్లు విసురుతున్నారని అదంతా జనం గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొద్దెరగని బిచ్చగాళ్లు, ఎవరికి పుడితే ఎవరినో ముద్దాడుతారు, ప్రైవేట్ సైన్యం ఇలాంటి బిఆర్ఎస్ చెప్పిన అంశాలపై తాము చర్చకు సిద్ధమని దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## స్వామి వివేకానంద సేవాసమితి - కొందుర్గు వారి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం





**తొలి అక్షరం/కొందుర్గు ఆగస్టు 07:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని కొందుర్గు మండల కేంద్రంలోనీ ప్రభుత్వఉన్నత పాఠశాల, న్యూ గీతాంజలి హై స్కూల్ ,ఆక్స్ఫర్డ్ హై స్కూల్ లోరక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాలలా ప్రధానోపాద్యాయులు,ఉపాధ్యులు పాల్గొని మనందరం కలిసి దేశాన్ని ,ధర్మాని అలాగే ఈ సమాజాని రక్షిచుకోవాలి తెలియజేస్తూ,నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనందరం కలిసి ఈ దేశనికి ధర్మానికి రక్ష అనే నినాదంతో ఈ కార్యక్రమంనిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సేవా సమితి అధ్యక్షులు, పెరుమాళ్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జెనిగా వినోద్,సోషల్ మీడియా ఇంచార్జ్ నరేష్,యాదగిరి, మహేష్, శ్రీకాంత్ సేవా సమితి సభ్యులు..తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏబీవీపీ షాద్ నగర్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం

- ఏబీవీపీ షాద్ నగర్ నగర కార్యదర్శి పాత్లావత్ నవీన్ నాయక్





**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 07:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో పలు స్థానిక కళాశాలలు బామ్ డిగ్రీ కాలేజ్ , విజ్ఞాన్ జూనియర్ కళాశాల,విజేత జూనియర్ కళాశాల, విశ్వభారతి జూనియర్ కళాశాలలో 2200మంది విద్యార్థులతో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ షాద్ నగర్ నగర కార్యదర్శి పాత్లావత్ నవీన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో సోదర సోదరీమణి భావం, కులమత భేదం లేకుండా విద్యార్థుల్లో ఐక్యత భావం కోసం, సమాజం పట్ల మనమంతా ఒకటే కుటుంబం అనే భావం పెంపొందించడానికి మన సాంస్కృతి తెలియజేయడానికై విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసి నీకు నేను రక్ష నీవు నాకు రక్ష మనందరము ఈ దేశానికి రక్ష అంటు మన అందరం సంస్కృతికి రక్ష - ఏబీవీపీ షాద్ నగర్ ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నవీన్, సాయికుమార్, మనోజ్, జస్వంత్ ,కోమల్, అభి, రామ్ చరణ్, రమేష్ ,వినయ్ ,పవన్, అక్షయ్, మరియు సాయి తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ లీడర్ ఎలక్షన్ ఓటింగ్



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 07:** షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో నేడు పాఠశాల ఆవరణలో స్కూల్ లీడర్ ఎలక్షన్ నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థులు హెడ్ గర్ల్ గా ఏ దీక్షిత వి. దీపిక,సహస్ర, శ్రేష్ఠ శ్రీ , మరియు బాలుర నుండి హెడ్ బోయ్ గా అభిరామ్,అఖిల్, హర్షిత్ దూబే,గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రత్యక్ష ఓటింగ్ విధానంలో పాల్గొని విద్యార్థులను ఎన్నుకొన్నారు. బాలుర నుండి గౌతమ్ రెడ్డి ని, బాలికల నుండి దీక్షిత ను ఎన్నుకోవడం జరింగింది. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రఫత్ సుల్తానా అభినందించారు.వీరు రాబోవు తరాలలో ఒక మంచి నాయకుడిగా ఎదగాలని రాబోవు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచాలని తమకు జన్మనిచ్చిన తల్లితండ్రులను, విద్యనభ్యసించిన పాఠశాలకు మంచిపేరు తీసుక రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, రఫీ,ఇమ్రాన్, సుజాత, మీనా, సునీత మరియు ఇతర ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# వికలాంగుల పెన్షన్ రూ.3వేలకు పెంచాలి

- కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్‌కు వినతి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు7:** వికలాంగుల పెన్షన్‌ను రూ.300 నుంచి రూ.3వేలకు పెంచాలని అలాగే పెన్షన్‌కు అర్హతను 80శాతం నుంచి 40శాతంకి తగ్గించాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్‌ను మంత్రి లక్ష్మణ్ కుమార్ కలిశారు.ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు.వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకం (ఐజిఎన్డిపిఎస్)కింద 18-79 సంవత్సరాల వయస్సు గల వికలాంగులకు రూ.300, 80 సంవత్సరాలు, ఆపై వయస్సు వారికి రూ.500 పెన్షన్ ఇస్తోందని గుర్తు చేశారు.2014 నుంచి బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెంచలేదని వారు పేర్కొన్నారు. ఇప్పుడు ఇస్తున్న రూ.300 పెన్షన్ వికలాంగుల ప్రాథమిక అవసరాలకు ఏమాత్రం సరిపోదని, గత పదేళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు ఐదు రెట్లు పెరిగాయని వివరించారు.2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం వికలాంగులకు 5 శాతం బడ్జెట్ అంటే సుమారు రూ.1 లక్ష కోట్లు కేటాయించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ కోరారు.ఈ మొత్తాన్ని కేటాయించి దేశవ్యాప్తంగా ఉన్న వికలాంగుల పెన్షన్‌ను కనీసం రూ.3వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం 80శాతం వైకల్యం ఉన్నవారికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని, ఇది సరైన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 40శాతం బెంచ్‌మార్క్ వైకల్యం ఉన్నవారు అన్ని సంక్షేమ పథకాలకు అర్హులని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం 40శాతం వైకల్యం ఉన్నవారికి కూడా పెన్షన్ ఇస్తోందని, త్వరలో పెన్షన్‌ను రూ.6వేలకు పెంచుతామని తెలిపారు.ఈ విషయంలో కేంద్రాన్ని తెలంగాణను రోల్ మోడల్‌గా తీసుకోవాలని కోరారు.తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా అందించే ఉచిత పరికరాలను దేశంలో ఎక్కడా లేని విధంగా 40శాతం వైకల్యం ఉన్నవారికి కూడా ఇస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్రం కూడా 40శాతం వైకల్యం ఉన్నవారికి పరికరాలు ఇవ్వాలని కోరారు. ఒకవేళ కేంద్రం పెన్షన్ పెంచకపోతే వికలాంగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి, కార్పొరేషన్ చైర్మన్‌తో పాటు కాంగ్రెస్ చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్, పెటిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ ప్రెసిడెంట్ కోట మల్లికార్జున్ రావు కూడా పాల్గొన్నారు.

# నగరంలో భారీ వర్షాలు






- ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం
- ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు7:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. భారీ వర్షం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీఎస్ నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో విపత్తుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జల మండలి ఎండీ అశోక్ రెడ్డి, విద్యుత్ విభాగం సీఎం?డీ ముష్రాఫ్ అలీ, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక, మూడు పోలీస్ కమిషనరేట్ల కమిషనర్లు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ... సాయంత్రం నుంచి కురుస్తున్న ఆకస్మిక వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండి, ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో 12 సె.మీ. వరకు వర్షపాతం నమోదైందని తెలియజేశారు. వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, నీటి నిలిచే ప్రాంతాలపై (వాటర్ లాగింగ్ పాయింట్స్) ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐటీ కారిడార్, టీవీ-9, టైమ్స్ ఆఫ్ ఇండియా, రాజ్‌భవన్, షేక్‌పేట్ ఏరియాల్లో నీటి నిల్వ సమస్య వస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, డ్రైనేజ్ నాలాల మూతలను ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే, వర్షం పడే సమయంలో విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకూడదని తెలిపారు.క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని సీఎస్ సూచించారు. హైడ్రా తో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అధికారులు స్పందిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది వేగంగా స్పందిస్తున్నారని, తామంతా అప్రమత్తంగా ఉన్నామని సీఎస్‌కు తెలియజేశారు. 250 బృందాలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, హైడ్రా, జీహెచ్ఎంసీ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. జీహెచ్ఎంసీ, కలెక్టర్ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈరోజు రాత్రి హిమాయత్ సాగర్‌కు చెందిన ఒక గేటును ఓపెన్ చేసి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.దాదాపు 250 విద్యుత్ సమస్యలు నమోదయ్యాయని, వాటిలో 149 సమస్యలను వెంటనే పరిష్కరించామని, మిగతా ఫిర్యాదులు మరో 30 నిమిషాల్లో పూర్తవుతాయని అధికారులు తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ యంత్రాంగం సూచనలను పాటించి సహకరించాలని కోరారు.ఈ వర్షాల నేపథ్యంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షించాలని సీఎస్ ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ పరిధిలో బల్దియాకు చెందిన దాదాపు 150 బృందాలు క్షేత్ర స్థాయిలో ఉండి నీటి నిల్వలను తొలగించడం, లోతట్టు ప్రాంతాలలో ముంపునకు గురికాకుండా చూడటం వంటి చర్యలను చేపడుతున్నాయని వెల్లడించారు. అదేవిధంగా హైడ్రాకు చెందిన 201 మాన్‌సూన్ బృందాలు క్షేత్ర స్థాయిలో ఉన్నాయని తెలిపారు. ప్రధానంగా వర్షపు నీటితో ఉన్న ప్రధాన రహదారులలో నీటిని తొలగించి రవాణా సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.నగరంలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని ఎస్పీడీసీఎల్ సీఎం?డీని ఆదేశించారు. అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖకు చెందిన బృందాలన్నీ తగిన ఎక్విప్‌మెంట్‌తో సిద్ధంగా ఉన్నాయని వివరించారు. నగర ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సీఎస్ తెలిపారు. వర్షాలు, వరదల వల్ల ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో జీహెచ్ఎంసీ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టరేట్‌ల కంట్రోల్ రూమ్‌లకు, హైడ్రా కంట్రోల్ రూమ్‌లకు, అలాగే డయల్ 100, 116లకు ఫోన్ చేయాలని సీఎస్ సూచించారు

# తెలంగాణలో ఎస్సీ సంక్షేమానికి కేంద్రం సాయం విడుదల చేయండి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు7:** తెలంగాణలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సంక్షేమం కోసం కేంద్రం నుంచి రావలసిన నిధులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేంద్రాన్ని కోరారు.గురువారం ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి రామ్‌దాస్ అథవాలేతో ఆయన భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయనతోపాటు తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య కూడా ఉన్నారు.కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసిన తర్వాత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, పీసీఆర్/పీవోఏ చట్టాల అమలు కోసం కేంద్రం నుంచి రూ. 232.68 కోట్లు (గత బకాయిలతో కలిపి) మరియు పీఎం-అజయ్ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 82.20 కోట్లు విడుదల చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ నిధుల విడుదల వల్ల ఎస్సీ వర్గాల న్యాయం, సాధికారత, అభివృద్ధి మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిధుల కోసం రాష్ట్రం ఇప్పటికే తన వాటాను చెల్లించిందని, అయితే కేంద్రం వాటా ఇప్పటివరకు విడుదల కాలేదని మంత్రి తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం కోరిన మంత్రి తెలంగాణలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి లక్ష్మణ్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1,023 రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సుమారు 650 అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, ఇది విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆయన చెప్పారు. ఇప్పటివరకు 55 యుఐఐఆర్ ప్రాజెక్టులకు రూ. 200 కోట్లు వ్యయంతో పనులు మంజూరయ్యాయని, ఈ పాఠశాలలు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందిస్తాయని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్‌ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండదండగా కమలాకర్**

**పదేళ్లు టిఆర్ఎస్ పార్టీ కుట్రల్నీ ఎదిరించిన నాయకుడు**

**విద్యార్థి ఉద్యమ నాయకుడు నుంచి మంచి గుర్తింపు పొందిన నాయకుడు**

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సరైన మార్గమని ఎన్నో పోరాటాలు, ధర్నాలు రాస్తారోకోలు పాల్గొన్న వ్యక్తి**

**బీసీల ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి**

**ముఖ్యమంత్రిచే నేడు కీర్తి పొందిన బీసీ నాయకుడు**

**మానుకోట జిల్లా లో బీసీ ఉద్యమం ముందుకు తీసుకెళ్లండి.**

**ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా పట్ల కమలాకర్ ని అభినందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**స్థానిక సంస్థల్లో బీసీలు సత్తా చాటాలి అని ముఖ్యమంత్రి సూచన.**

**పార్టీ కష్ట కాలంలో అండగా ఉన్న వ్యక్తి అని ముఖ్యమంత్రికి వివరించిన డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్.**

**తొలి అక్షరం/చిన్న గూడూరు ఆగస్టు 7:** 42% బీసీలకు కొరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కాంగ్రెస్ ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా నుంచి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ బీసీ నాయకుడు హస్తినా కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ధర్నా లో చురుకుగా పాల్గొన్న డోర్నకల్ బాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ నీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీలోని తన నివాసానికి పిలిపించుకొని అభినందించారు. జిల్లా నుంచి ముఖ్యపాత్ర పోషించినందుకు బీసీల పట్ల నాయకత్వం వహించాలని రేవంత్ రెడ్డి గునిగంటి కమలాకర్ కు సూచించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో బీసీలందరినీ ఐక్యం చేసి మహబూబాబాద్ జిల్లా తరఫున రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు నిర్విరామంగా శ్రమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు కమలాకర్ చెప్పుకొచ్చారు. బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటై 42% బీసీలకు రిజర్వేషన్ రాకుండా చేయడం కోసం రెండు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా బీసీల అందరం ఐక్యమై రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి బీసీలకు న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరం కాంగ్రెస్ కు అండగా నిలవాలని




పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ మెడల్ వంచైన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని గునిగంటి కమలాకర్ చెప్పారు.




---

# జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

**• పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం**

**• పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు-చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ- దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు- వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు-ంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.



# మనమూ తగ్గేదేలే అనాల్సిందే


**• అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే**

**• కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

# వైపరీత్యాల సుడిలో దేవభూమి

దేవభూమిగా పేరు పొందిన ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలు వైపరీత్య వలయాలుగా మారడం శోచనీయం. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఆకస్మిక వరదల ప్రళయం జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు, క్లౌడ్ బరస్ట్‌ల విపత్తుతో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. వీరిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. ఉత్తరాఖండ్‌లో నాలుగు జాతీయ రహదారులతో సహా 617 రోడ్లు ధ్వంసమయ్యాయి. 130 మందికి పైగా ప్రజలను సహాయక బృందాలు రక్షించాయి. కొండచరియలు విరిగిపడుతున్నాయి. ధరాలీ గ్రామమే వరదలకు కొట్టుకుపోయింది. మరో గ్రామం సుకీ జలమయమైంది. హిమాచల్‌లో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కిన్నౌర్ జిల్లాలో భారీ వరదలు సంభవించడంతో కైలాస్ యాత్ర ట్రెక్కింగ్ మార్గంలో వందలాది మంది యాత్రికులు వరదల్లో చిక్కుకున్నారు. ఐటిబిపి సిబ్బంది స్పందించి 413 మంది యాత్రికులను కాపాడగలిగింది. ఈ విధంగా ఏటా ఈశాన్య భారతంలో జలప్రళయం సంభవించడం, కొండచరియలు విరిగిపడడం, గ్రామాలు నేలమట్టం కావడం తరచుగా జరుగుతోంది. పర్యాటక ప్రాంతాలకు ప్రసిద్ధి చెందిన ఈశాన్య భారతంలో టూరిజం అభివృద్ధి చెంది ఆదాయం బాగా వస్తున్నా పొంచి ఉన్న విపత్తుల నివారణ ప్రణాళికలపై ఆయా ప్రభుత్వాలు శ్రద్ధ చూపించడం లేదు. మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయే సరికి పాలనా యంత్రాంగాలు కళ్లు తెరిచి లబోదిబోమనడం తప్ప ఈ వైపరీత్యాలను ఎలా నివారించగలమో అన్న ప్రయత్నాలు సరిగ్గా జరగడం లేదు.2013 లో కేదార్‌నాథ్ విషాద సంఘటన నుంచి దేశం సరైన గుణపాఠం నేర్చుకోవడం లేదనిపిస్తోంది. ఆనాడు వేలాది గ్రామాలు వరదల్లో దెబ్బతిన్నాయి. 5000 మంది గల్లంతయ్యారు. క్రమబద్ధం లేకుండా సాగే రియల్ ఎస్టేట్ నిర్మాణాలు విధ్వంసాన్ని మరింత తీవ్రం చేశాయి. 2021లో హిమనదీయ సరస్సు విస్ఫోటనంతో వరద ప్రళయం సంభవించి చమోలీ ప్రాంతాన్ని నాశనం చేసింది. అలాగే జోషిమఠ్ విధ్వంసం ప్రళయం సృష్టించింది. టూరిస్టులను ఆకర్షించడానికి నదీ తీర ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాల నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. ప్రకృతిపరంగా కొన్ని వైపరీత్యాలు జరుగుతుండగా, మానవ కల్పిత చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే నష్టం జరుగుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగకపోవడం ప్రధాన లోపం.సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై చర్చలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాలతో అత్యధిక సంఖ్యలో చెట్లను కూల్చి వేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు.



అరుణాచల్‌లోని భారీ డిబాంగ్ డ్యామ్ నిర్మాణం కోసం 2.7 లక్షల చెట్లను కూల్చివేశారు. డెహ్రాడూన్‌లో ప్రాజెక్టుల కోసం 11,000 చెట్లను కూల్చివేయడానికి ప్రభుత్వ వర్గాలు సిద్ధం కాగా, సుప్రీం కోర్టు అడ్డుచక్రం వేసింది. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు ఒక ప్రణాళిక లేకుండా సాగే కొండ క్వారీ పనులు ఇవన్నీ కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ అధ్యయనం పేర్కొంది.గత ఏడాది నైరుతి పవనాల ప్రభావంతో సిక్కిం, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాల్లో కుంభవృష్టి సంభవించి ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడ్డాయి. వేలాది మంది నిర్వాసితులయ్యారు. 34 మంది ప్రాణాలు కోల్పోయారు. అసోంలోని 19 జిల్లాల్లో మూడు లక్షల మంది వరకు వరద బాధితులయ్యారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల నివారణకు బడ్జెట్‌లో మూడోవంతు వెచ్చిస్తోంది. అయినా సరైన ప్రణాళికలు ఆచరణలోకి రావడం లేదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో నేల క్షీణించి కోతకు గురికావడం. జోషిమఠ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో విపరీత పరిణామాలు సంభవించడం చర్చనీయాంశం అవుతున్నాయి. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) ఈ కొండచరియల ప్రమాదాలపై 2020లో అధ్యయనం నిర్వహించింది.దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్‌లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు అకస్మాత్తుగా విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ తన నివేదికలో హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి ఉత్తరాఖండ్ 51 శాతం అనువైన ప్రాంతంగా వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరో ప్రాంతం గా ఈశాన్య ప్రాంతం రికార్డుకెక్కింది. ఈ ప్రాంతాల్లో ఆరు నెలలపాటు భారీగా వర్షాలు కురుస్తుంటాయి. కొండచరియల ముప్పు తప్పించడానికి నిర్మాణాత్మక ఇంజినీరింగ్ పనులు చేపట్టడం అవసరమని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచిస్తోంది. కొండచరియలు విరిగిపడే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించడానికి, తగిన మౌలిక సౌకర్యాలు కల్పించడానికి 'నేషనల్ ల్యాండ్ స్లైడ్ ససెప్టిబిలిటీ మేపింగ్' ప్రక్రియను అమలు చేయవలసి ఉంటుందని జిఎస్ఐ సూచిస్తోంది.